# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 85 ప్రకాశం, బుధవారం 24- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కార్గో వారోత్సవాలను విజయవంతం చేయాలి.. ఆర్టీసీ డిఎం రాపూరి శ్రీనివాసులు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఆర్టీసీ కార్గో డెలివరీ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక సిబ్బంది సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20 నుంచి జనవరి 19 వరకు జరిగే వారోత్సవాలను సిబ్బందికి దిశా నిర్దేశము చేశారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ శ్యామ్ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ నైట్ బస్

సర్వీసు సేవలను వినియోగిం చు కోవాలి.. ఆర్టీసీ డిఎం రాపూరి శ్రీనివాసులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** కందుకూరు నుంచి సింగరాయకొండ రైల్వే స్టేషన్ వరకు నైట్ బస్ సర్వీసు ను ప్రయాణికులు వినియోగించుకోవాలని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు అన్నారు. స్థానిక సిబ్బంది తో సమావేశము మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నుంచి రాత్రి 9 గంటలకు, ఒంగోలు నుంచి 11 గంటలు, కందుకూరులో 1 గంట, సింగరాయకొండలో 2 గంటలు, కందుకూరులో3 గంటలు, సింగరాయకొండలో 4 గంటలకు ఆయా రైలు రాకపోకలు చేసే సమయాలలో ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు బస్సు సర్వీసును నడుపుతున్నామని చెప్పారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సమావేశములో ట్రాఫిక్ సిఐ శ్యామ్ ప్రసాదు, ఏవో మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ అజిత ఏజెండ్లను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్లను ఒంగో లు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాగుంట శ్రీనివాసు లు రెడ్డి మర్యాదపూర్వకంగా కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల బోకేను అందజేశారు.

## కాలువలోకి దూకిన మోటార్ సైకిల్

వ్యక్తికి తీవ్ర గాయాలు మానవత్వం చూపిన 10 టీవీ విలేకరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**రోడ్డు పక్కన సైడ్ కాలవలోకి బైకు పడి వ్యక్తికి గాయాలైన ఘటన కందుకూరులో జరిగింది. తహసిల్దార్ కార్యాలయం ప్రధాన గేటు పక్కనే ఉన్న కాలువలో మోటార్ సైకిల్ దూసుకువెళ్లి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అదే దారిలో వెళ్తున్న 10 టీవీ విలేఖరి మాధవరావు స్పందించి బాధితుని వద్దకు చేరుకున్నారు. వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేసి ఏరియా వైద్యశాలలో చేర్పించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ప్రమాదంలో గాయాలుపాలైన వ్యక్తి వద్ద ఉన్న ఫోన్ తో వారి బంధువులు సమాచారం ఇచ్చారు. గాయపడ్డ వ్యక్తి దూబగుంట గ్రామంగా తెలుస్తుంది. ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు లేక పోవడంతో ఘటన జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఇకనైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం: విద్యార్థులకు సబ్ కలెక్టర్ డి. హిమా వంశీ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '100 డేస్ యాక్షన్ ప్లాన్'లో భాగంగా సబ్ కలెక్టర్ డి. హిమ వంశీ స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్‌ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, పరీక్షలకు వారి సన్నద్ధతను స్వయంగా పరిశీలించారు.

కీలక అంశాలు:

జవాబు పత్రాల పరిశీలన: పాఠశాలలో జరుగుతున్న ఇంగ్లీష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వారు రాస్తున్న సమాధాన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల చేతిరాత, ప్రెజెంటేషన్ మర సమాధానాల సరళిపై టీచర్లకు పలు సూచనలను చేశారు.

సమయ పాలనపై ఆదేశం: తాను సందర్శించిన సమయంలో విద్యార్థుల పరీక్షకు అంతరాయం కలగకుండా చూసేందుకు, తాను కేటాయించిన సమయాన్ని అదనంగా విద్యార్థులకు ఇవ్వాలని అక్కడి ఇంగ్లీష్ ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు.

విద్యార్థులకు సూచనలు: విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి, పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. ముఖ్యంగా కఠినమైన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి, మంచి గ్రేడ్లు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

సబ్ కలెక్టర్ గారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం ఎంఈఓ 2 కే సుబ్బారెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి , ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య , స్టాఫ్ సెక్రటరీ చిత్తూరు వెంకటేశ్వర్లు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎస్ మాధవ రెడ్డి , కే రాంబాబు, ఐ వి బి మురళీధర్ రావు ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**క్రైంకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని పామూరు రోడ్డులో బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాస్టర్ భాస్కర్ పవిత్ర గ్రంథంలోని దేవుని మాటలను ప్రతి విశ్వాసి ఆచరించి, ఇరుగుపొరుగు వారికి సహాయపడాలని విద్యార్థులకు సూచించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ..ఏసుక్రీస్తు సూచించిన శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలమని సందేశం ఇచ్చారు.సంస్థ డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. బాలయేసు జననం లోకానికి వెలుగును నింపిందని, ఏసుక్రీస్తు బోధనలు అనుసరించదగిన మార్గదర్శకాలని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన 'క్రీస్తు జననం' నాటక ప్రదర్శన, అభినయ నృత్యాలు శాంటా క్లాజ్ వేషధారణలు అందరినీ విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ కలిసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రై కౌంటర్ ప్రతినిధి,** నగరంలోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పూల బోకేను అందజేశారు.

# శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో సాగిన ఫేర్వెల్ డే వేడుకలు





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పట్టణంలోని ఓ.వి రోడ్ నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల శ్రీ వివేక డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఫేర్వెల్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో కళాశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా నిలిచారు.కోలాటం,నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి తమ కర్తవ్యాన్ని గుర్తు తెచ్చుకొని మెలగాలని అలాగే తల్లి దండ్రుల కష్టాలను గుర్తు చేసుకుని వారు మీ మీద పెట్టుకున్న ఆశలను, ఆశయాలను నెరవేర్చుకునేలా క్రమశిక్షణ తో కష్టపడి చదివి ఉన్నత మైన స్థానాలలో స్థిరపడాలని విద్యార్థులకి సూచించారు.కళాశాల విజయపథం లో ముందుకు పోయేందుకు కారకులుగా నిలుస్తున్న తోటి యాజమాన్య సిబ్బందికి,ఉపాధ్యాయ సిబ్బంది కి,తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కార్యక్రమానికి విచ్చేసిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు లు వారి విలువైన సందేశాలను విద్యార్థుల కు తెలియజేశారు.అనంతరం అత్యధిక మార్కులు తెచ్చుకున్న మెరిట్ స్టూడెంట్స్ కు,కళాశాల ఉపాధ్యాయ సిబ్బందికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో.. శ్రీ వివేకా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి %ఁ% మెడికల్ అకాడమీ సిబ్బంది,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ సిబ్బంది,డీన్స్,ప్రిన్సిపాల్స్, విద్యార్థులు,మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగముల పంపిణీ కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**, పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడిలో నెల్లూరు పురోహిత మిత్ర ఆధ్వర్యంలో కందుకూరు అర్చక పురోహితులకు మువ్వ ప్రసాద్ సారధ్యంలో పంచాంగలా పంపిణి కార్యక్రమ%శీ% మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్చక పురోహితులకు ఎదురయ్యే సమస్యల పట్ల అందరూ కలిసికట్టుగా పని చేయాలని, సమర్థవంతగా ఎదుర్కోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్వయంపాకుల కృష్ణ కాంత్ , నెలబోట్ల జనార్దన్ , వాకాని వాసు , కోవూరు రమణ , గూడ సుబ్రహ్మణ్యం , పిన్నం రాజు వేణుగోపాల్ , గుంటూరు సాయి , అల్లూరి వాసు, గణపతి రాజు నాగరాజు , పొందూరి నాగేశ్వర్రావు , గుడ్లదోన ఫణి పాల్గొన్నారు.

# సామాన్యుడిలా ఆస్పత్రి సందర్శన




**క్రైం కౌంటర్ న్యూస్ :** నక్కపల్లి, డిసెంబరు 23 : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్‌గౌర్ మంగళవారం మధ్యాహ్నం సామాన్య వ్యక్తిలా నక్కపల్లి ఆస్పత్రికి వెళ్లారు. ఓపీ కౌంటర్‌లో పేరు నమోదు చేయించుకున్నారు. అనంతరం వైద్యుల వద్దకు వెళ్లారు. తనకు దగ్గు, జలుబు ఉందని చెప్పి ప్రిస్క్రిప్షన్ రాయించుకుని మందులు ఇచ్చే గది వద్దకు వెళ్లారు. మందులు తీసుకున్నారు. తన పరిశీలన అనంతరం అసలు విషయం చెప్పారు. వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అసలు విషయం చెప్పేసరికి ఆస్పత్రి వైద్యాధికారులు సహా సిబ్బందంతా ఉలిక్కిపడ్డారు. తరువాత ఆస్పత్రిలో జనర ల్, గైనిక్ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. భోజనం, వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. వాష్‌రూమ్స్ పరిశీలించారు. ఆస్పత్రి నిర్వహణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విధాన పరిషత్ సహా జిల్లా ఆస్పత్రుల్లో ఖాళీగా వున్న వైద్యాధికారులు, వైద్య నిపుణుల పోస్టులను వచ్చే జనవరి నెలాఖరునాటికి భర్తీ చేస్తామని చెప్పారు. ఆయన వెంట ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రవి కిరణ్, వైద్యాధికారులు అనూష, ఇషాక్, రవి కిరణ్, ఈశ్వర ప్రసాద్, తదితరులు వున్నారు.

# శ్రీగాయత్రి విద్యాసంస్థల వార్షికోత్సవ మహెూత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,శ్రీ గాయత్రి విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుక మహెూత్సవ-2 కె 25 పోస్టర్ ను చైర్మన్ రామకృష్ణ రావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిమహెూత్సవ్ 2కె 25 కార్యక్రమం జనవరి 10- తేదీన అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగనున్న ఈ మహెూత్సవ -2కె 25 విద్యార్థుల ప్రతిభకు అద్భుత వేదికగా నిలవనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, పాశ్చాత్య నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, వివిధ వినోదాత్మక అంశాలు సమ్మిళితంగా ఉండబోతున్నాయని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి సాంస్కృతిక అవగాహనను విస్తరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. మహెూత్సవ్ 2కె 25 విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులకు మరపురాని అనుభూతిని అందించేలా ఘనంగా నిర్వహించబడుతుందని నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ భరద్వాజ్, ఆయా క్యాంపస్‌ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి గుండెపోటుతో మృతి



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోనిబడేవారిపాలెం, వలేటివారిపాలెం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు గుండెపోటుతో మంగళ వారం సాయంత్రం మృతిచెందారు.

# పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ కానుక అంద జేత పొడపాటి సుధాకర్



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి ,**క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు కార్మికులు సేవలను గుర్తించి కరేడు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నగదు సహాయం అందించాలని భావించారు. ఆయన సూచనలతో టీడీపీ నాయకులు పొడపాటి సుధాకర్ 13 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున నగదు అంద జేశారు. క్రిస్మస్ పండుగను కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యే నాగేశ్వరరావు, పొడపాటి సుధాకర్ కు కృతజ్ఞతలనుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు కన్నా ప్రసాదు, సుంకర చెంచురామిరెడ్డి, చిట్టాప్రభాకర్ రెడ్డి, ద్వారం స్వామి శేఖర్ రెడ్డి, సంకె పాలచంద్రరావు, స్టూడియో వాసు, సుధాకర్, పున్నేపల్లి శీను, గోపాల్ మర్రిబోయిన వెంకయ్య, బ్రహ్మయ్య, కృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సస్య రక్షణ చర్యలను పాటించాలి.. ఏవో శేషారెడ్డి



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలంలోని కొండసముద్రం, జెడ్ .ఉప్పలపాడు రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. స్థానిక రైతు పోగాకు పంటను పరిశీలించి విచక్షణారహితంగా పురుగు, తెగుళ్ళ మందుల వినియోగం వలన పర్యావరణ కలుష్యం అవ్వడమేకాక, పురుగులలో, మందులు తట్టుకొనే శక్తి పెరిగి, రైతులకు నష్టం కలుగుతుందన్నారు. వీటికి పురుగులను అదుపులో ఉంచే మిత్ర పురుగులు నశించి పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది. ఇటీవల కాలంలో, ఎగుమతి చేయబడు పొగాకు లో పురుగు మందుల అవశేషాల సమస్య ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నదనీ చెప్పారు.ఈ సమస్యలను అధిగమించడానికి అధిక దిగుబడి సాధించడానికి సమగ్ర సస్యరక్షణను పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది కే రవి, హరికృష్ణ రెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సాగర తీరంలో ఇసుక దోపిడీ

**క్రైం కౌంటర్ న్యూస్ :** రాంబిల్లి, డిసెంబరు 23 మండలంలోని కొత్తపట్నం సమీపంలో సముద్రతీరం వెంబడి ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రి పది గంటల తరువాత ఎక్స్‌కవేటర్లను ఏర్పాటు చేసిన ఇసుకను తవ్వి లారీలు, ట్రాక్టర్లలో తరలించుకుపోతున్నారు. రాంబిల్లి, అచ్యుతాపురం మండలాల పరిధిలోని ప్రత్యేక ఆర్థిక మండలిలో పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించిన భూముల్లో 'ల్యాండ్ ఫిల్లింగ్' కోసం సముద్ర ఇసుకను వినియోగిస్తున్నారు. నదుల్లోని ఇసుక కంటే సముద్ర తీరంలోని ఇసుక తక్కువ ధరకు లభిస్తుండడం, ప్రత్యేక ఆర్థిక మండలికి చేరువలో వుండడంతో అక్రమార్కులకు బాగా కలిసొచ్చింది. పరిశ్రమలతోపాటు రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఇతర ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి కూడా సముద్ర ఇసుకను వినియోగిస్తున్నారు. ఈ ప్రాంతం అటవీ శాఖ పరిధిలో వుండడం, స్థానికంగా పర్యవేక్షణ లేకపోవడం, రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంతో సముద్ర తీరంలో ఇసుక తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. మండలంలో కొత్తపట్నంతోపాటు మరికొన్ని గ్రామాల్లో కూడా సముద్ర తీరంలో ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఇసుక రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నట్టు తెలిసింది. అధికారులు వెంటనే స్పందించి, ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేయకపోతే తుఫాన్ల సమయంలో సముద్రం నీరు గ్రామాల్లోకి వచ్చే ప్రమాదం వుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# విశ్వభారతి పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రైమ్ కౌంటర్ న్యూస్ ...ప్రకాశం జిల్లా... గిద్దలూరు పట్టణం లోని విశ్వభారతి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా గిద్దలూరు సీఐ కె. సురేష్ , పాస్టర్ రంజిత్ పీటర్ సత్యానందం హాజరయ్యారు...

# ఏపీ ప్రజలకు శుభవార్త.. ఆ మార్గంలో కొత్తగా డైలీ ప్యాసింజర్ రైలు

క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 23 ఏపీలోని రైలు ప్రయాణికులకు రైల్వే శాఖ ఓ శుభవార్త వినిపించింది. గుంతకల్లు – మార్కాపురం డైలీ ప్యాసింజర్ రైలుపై కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ విషయంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి చేసిన విజ్ఞప్తిని తాము పరిగణలోకి తీసుకుంటున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో నంద్యాలలో రైల్వే సేవల విషయంపై మాట్లాడారు. నంద్యాల జిల్లాలో రైల్వే సేవలను మరింత మెరుగుపరచాలని కోరిన శబరి.. నంద్యాల మీదుగా గుంతకల్లుకు పగటి పూట మెమో లేదా ప్యాసింజర్ రైలును నడపాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ నేపథ్యంలో బైరెడ్డి శబరి వినతిపై రైల్వే శాఖ స్పందించింది. గుంతకల్లు – మార్కాపురం డైలీ ప్యాసింజర్ రైలు ప్రవేశపెట్టే ప్రతిపాదన తమ వద్ద పరిశీలనలో ఉందని వెల్లడించింది. దీంతో ఈ ప్రాంతవాసుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. మరోవైపు నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటి సమయంలో రైళ్లు నడపాలని గత కొంతకాలంగా స్థానికులు కోరుతున్నారు. బేతంచెర్ల మీదుగా దుపాడు వరకూ కొత్తగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ఎంపీ బైరెడ్డి శబరి గతంలో కేంద్రాన్ని కోరారు. ఈ సందర్భంగా నంద్యాలలో నడిచే రైళ్ల వివరాలను ఆమె వెల్లడించారు. నంద్యాల నుంచి గుంతకల్లుకు వెళ్లే నాలుగు రైళ్లూ కూడా రాత్రి పూట మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. అది కూడా పూర్తిగా అర్ధరాత్రి సమయంలో ఉన్నాయని శబరి వివరించారు.

దీంతో ఈ మార్గంలో రోజువారీ ప్రయాణాలు చేసే విద్యార్థులు, ఉద్యోగులు,



రైలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని బైరెడ్డి శబరి రైల్వే శాఖ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని నంద్యాల మీదుగా గుంతకల్లుకు పగటి పూట ప్యాసింజర్ రైలును నడపాలని కోరారు. రోజువారీ మెమో రైలు లేదా ప్యాసింజర్ రైలును అందుబాటులోకి తేవాలని గతంలో పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. దీనిపట్ల రైల్వే మంత్రి అప్పట్లో సానుకూలంగా స్పందించారు. తాజాగా ఎంపీ వినతిపై స్పందించిన రైల్వే శాఖ.. నంద్యాల మీదుగా గుంతకల్లు నుంచి మార్కాపురం వరకూ డైలీ ప్యాసింజర్ రైలు నడిపే ప్రతిపాదన తమ వద్ద ఉందని వెల్లడించింది.

# పంచాయతీల పునర్విభజన జిల్లాలో ప్రక్రియ ఆరంభం

**జనాభా, ఆదాయం, శివారు గ్రామాల దూరం ప్రాతిపదిక**

**ప్రజల ఆమోదం కోసం గ్రామసభలు**

**అభ్యంతరాలు, అభిప్రాయాల స్వీకరణ**

**అత్యధిక గ్రామాల్లో ఏకాభిప్రాయం**

**కొన్నిచోట్ల రాజకీయ ఆధిపత్యం కోసం అభ్యంతరాలు**

క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 23 జిల్లాలో పంచాయతీల పునర్విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటు ప్రక్రియ మొదలైంది. పంచాయతీ జనాభా, పంచాయతీ కేంద్రం నుంచి శివారు గ్రామాలు వున్న దూరం, ఇతర నిబంధనల మేరకు కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆయా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజాభిప్రాయాలను సేకరిస్తున్నారు.

జిల్లాలో ప్రస్తుతం 646 గ్రామ పంచాయతీలు వున్నాయి. ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం వచ్చే ఏడాది మార్చితో ముస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత పంచాయతీ కేంద్రానికి దూరంగా వున్న తమ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు, నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణకు ముందే గ్రామ పంచాయతీల పునర్విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల పంచాయతీలకు గ్రేడింగ్‌లు ఇచ్చింది. గ్రేడ్–1 36 పంచాయతీలు, గ్రేడ్–2లో 18, గ్రేడ్–3లో 131, గ్రేడ్–4లో 87, గ్రేడ్–5లో 324 పంచాయతీలు వున్నాయి. ప్రభుత్వం నుంచి అందిన మార్గదర్శకాల ప్రకారం కొత్తగా పంచాయతీల ఏర్పాటుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. పంచాయతీల పునర్విభజన ప్రక్రియ జరగాలంటే ప్రధానంగా గ్రామ సభలు నిర్వహించాలి. ఈ సభల్లో లేవనెత్తిన అంశాలపై అధికారులు వివరణ ఇవ్వాలి. అందరి ఆమోదం పొందిన తరువాత పంచాయతీ పరిధిలో జనాభా, తలసరి ఆదాయం, ప్రస్తుత పంచాయతీ పరిధిలో ఎన్ని నివాస గృహాలు వున్నాయి, కొత్తగా ఏర్పడే పంచాయతీ పరిధిలోకి ఎన్ని ఇళ్లు వస్తాయి, భౌగోళిక సరిహద్దులు, పంచాయతీ కేంద్రం నుంచి శివారు గ్రామాలు ఎంత దూరంలో వున్నాయి, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల వివరాలపై సమగ్ర నివేదికను రూపొందించాలి. అనంతరం ఉన్నతాధికారులు వీటిని పరిశీలించి, నిబంధనలకు లోబడి కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఆమోద ముద్ర వేస్తారు.

కొత్త పంచాయతీల ఏర్పాటుకు వినతులు

చీడికాడ మండలం కోనాం పంచాయతీలో గుడివాడ కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు, ఎంపీడీఓకు గ్రామస్థులు వినతిప్రతం అందించారు. ఇక్కడ ఇంకా గ్రామ సభ నిర్వహించలేదు. మాకవరపాలెం మండలంలో మూడు పంచాయతీల విభజన కోరుతూ గ్రామస్థులు ఎంపీడీఓకు వినతిపత్రాలు అందజేశారు. రోలుగుంట మండలంలో గుర్రాలపాలెం, అంట్లపలెం పంచాయతీల



ఏర్పాటుకు గ్రామ సభలు నిరహించారు. మాడుగుల మండలంలో పోతనపాడు అగ్రహారం, జాలంపల్లి, లోవపొన్నవోలు, అవురువాడ, శంకరం, తాటిపర్తి పంచాయతీల నుంచి పలు గ్రామాలను వేరేచేసి కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సబ్బవరం మండలంలో పైడివాడ అగ్రహారం, నారపాడు, అసకపల్లి పంచాయతీల విభజన కోరుతూ స్థానికులు ఎంపీడీఓకు వినతిపత్రాలు అందజేశారు. అచ్యుతాపురం మండలం పూడిమడకను రెండు పంచాయతీలుగా చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు, సూచనలు, సలహాలను సేకరించి త్వరలోనే కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ పేర్కొన్నారు. కొత్త పంచాయతీలకు ప్రతిపాదనలు..

చోడవరం: మండలంలోని చాకిపల్లి పంచాయతీ శివారు రామజోగిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందుకు అనుకూలంగా తీర్మానం చేయడానికి పంచాయతీ పాలకవర్గం సుముఖంగా వుంది.

బుచ్చెయ్యపేట: మండలంలో కొత్తగా మూడు పంచాయతీలు ఏర్పాటయ్యే అవకాశంవుంది. బుచ్చెయ్యపేట పంచాయతీలోని నేతవానిపాలెం గ్రామాన్ని, ఆర్.భీమవరం పంచాయతీలోని చినభీమవరం గ్రామాన్ని, పెదపూడి పంచాయతీలోని నాలుగు శివారు గ్రామాలను కలిపి పంగిడి కేంద్రంగా కొత్త పంచాయతీని ఏర్పాటు చేయడానికి ఆయా గ్రామాల ప్రజలు సుముఖత వ్యక్తం చేశారు. కొత్త పంచాయతీలను అధికారికంగా ప్రకటించాల్సి వుంది.

గొలుగొండ: మండలంలో కొత్తగా నాలుగు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని అధికారులు చేసిన ప్రతిపాదనలకు ఆయా గ్రామ పంచాయతీల పాలకవర్గాలు ఆమోదం తెలిపాయి. గొలుగొండ పంచాయతీలో నాలుగు శివారు గ్రామాలు వున్నాయి. వీటిలో శ్రీరాంపురం, కొత్తజోగంపేట గ్రామాలతో శ్రీరాంపురం కేంద్రంగా ఒక పంచాయతీ, పేటమాలపల్లి, 80 కాలనీ గ్రామాలను కలిపి పేటమాలపల్లి కేంద్రంగా మరో పంచాయతీని ఏర్పాటు చేసేందుకు గొలుగొండ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. పాతమల్లంపేట పంచాయతీ శివారు కొత్తపాలెం, అంటిమానుజోర్లు, ద్వారకానగరం, పోలవరం, బుడ్డపాడు గ్రామాలను కలిపి కొత్తపాలెం కేంద్రంగా కొత్త పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. గుండుపాల పంచాయతీని జి.కొత్తూరు గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయనున్నారు. ఏటిగైరంపేట పంచాయతీలోని ఎర్రన్నపాలెం, సీతకండి, ముంగర్లపాలెం, గోరాపాలెం, వెంకటాపురం గ్రామాలతో కొత్త పంచయాతీ ఏర్పాటు కానున్నది.

కె.కోటపాడు: మండలంలో సుమారు మూడున్నర వేల మంది ఓటర్లు, 10 శివారు గ్రామాలు వున్న కింతాడ పంచాయతీని విడదీయాలని ఎప్పటి నుంచో ప్రజలు కోరుతున్నారు. ఇప్పుడు కొత్తగా మూడు పంచాయతీలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. కింతాడ, బత్తివానిపాలెం, గొంపవానిపాలెం గ్రామాలు ఒక పంచాయతీగాబీ జోగన్నపాలెం, గంగాభవానిపాలెం ఒక పంచాయతీగాబీ గొల్లలపాలెం, బొట్టవానిపాలెం కలపి ఒక పంచాయతీగాబీ రామచంద్రపురం, కుంద్రపువానిపాలెం, రావులమ్మపాలెం, మెరక రామచంద్రపురం గ్రామాలు కలిపి మరో పంచాయతీగా ఏర్పాటు కానున్నాయి.

ఎస్.రాయవరం: మండలంలో మూడు కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రజలు వినతిపత్రాలు సమర్పించడంతో అధికారులు గ్రామ సభలు నిర్వహించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తిమ్మాపురం పంచాయతీ నుంచి గోకులపాడు గ్రామాన్ని, వాకపాడు పంచాయతీ నుంచి బంగారమ్మపాలెం గ్రామాన్ని, పెనుగొల్లు పంచాయతీ నుంచి సోముదేవుపల్లి గ్రామాన్ని విడదీసి కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయడానికి ఆయా గ్రామసభలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి.

రావికమతం మండలంలో రగడ

రావికమతం: మండలంలో ఏడు పంచాయతీలను విభజించాలని ఆయా గ్రామాల ప్రజల నుంచి అధికారులకు దరఖాస్తులు అందాయి. వీటిలో ఐదింటికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. రెండు పంచాయతీల విభజనపై టీడీపీలో రెండు వర్గాల మధ్య విభేదాలు ఏర్పడడంతో విభజన పక్రియ సందిగ్ధంలో పడింది.

గుడివాడ పంచాయతీ విభజనపై నిర్వహించిన గ్రామ సభలో.. పిల్లవానిపాలెం కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని ఓ వర్గం కోరగా, వద్దని మరొక వర్గం ఆందోళనకు దిగింది. ఇదే పంచాయతీ పరిధిలోని మట్టవానిపాలెం గ్రామాన్ని కూడా కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలని అత్యధిక వార్డు సభ్యులు తీర్మానంతో సభకు వచ్చారు. దీంతో అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా వెళ్లిపోయారు.

తట్టబంద పంచాయతీ నుంచి ఎల్ఎన్‌పురం, పొర్లుపాలెం, బూరుగుపాలెం, కశిరెడ్డి పాలెం గ్రామాలను విడదీసి ఎన్ఎన్‌పురం కేంద్రంగా కొత్త పంచాయతీని ఏర్పాటు చేయాలని సర్పంచ్ వర్గం కోరుతుండగా, విభజన వద్దని ఎంపీటీసీ సభ్యుడు, మాజీ ఉప సర్పంచ్ వర్గీయులు పట్టుబట్టారు. దీంతో విభజన ప్రక్రియ ప్రస్తుతానికి నిలిచింది.

ఇక మేడివాడ నుంచి అప్పలమ్మపాలెం, జడ్.బెన్నవరం నుంచి కిత్తంపేట, మరుపాక నుంచి గొల్లలపాలెం, చీమలపాడు నుంచి చలిసింగం, పి.పొన్నవోలు నుంచి ఆర్.కొత్తూరు పంచాయతీ కేంద్రంగా కొత్త పంచాయతీల ఏర్పాటు దాదాపు ఖరారైనట్టు అధికారులు చెబుతున్నారు.

# పాఠశాల విద్యార్థుల మాదక ద్రవ్య వినియోగం పెరుగుతోందా? ఎయిమ్స్ అధ్యయనం సమాధానం

క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 23 భారతదేశంలో చిన్నవయసు పిల్లల్లో మాదకద్రవ్య వినియోగం గణనీయంగా పెరుగుతోందని ఎయిమ్స్ బహుళ-నగర అధ్యయనం వెల్లడించింది.ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%) ఆధ్వర్యంలో డిసెంబర్ 2025లో నిర్వహించిన సర్వే ప్రకారం, పాఠశాల విద్యార్థులలో మాదకద్రవ్య వినియోగం సగటున 13 సంవత్సరాల వయసులో ప్రారంభమవుతుంది, కొన్ని సందర్భాల్లో ఇంకా చిన్నవయసులోనే ప్రారంభమవుతుంది.%ూ××మీ% నేషనల్ డ్రగ్ డిపెండెన్స్ ట్రీట్‌మెంట్ సెంటర్ డాక్టర్ అంజు ధావన్ నేతృత్వంలోని పరిశోధకులు, ఢిల్లీ, బెంగళూరు, ముంబై, లక్నో, చండీగఢ్, హైదరాబాద్, ఇంఫాల్, జమ్మూ, దిబ్రూఘర్, రాంచీ వంటి 10 పట్టణ కేంద్రాలలో 5,920 మంది విద్యార్థులను ???? ఈ సర్వే నిర్వహించారు.పరిశోధన ఫలితాల ప్రకారం, 15.1% మంది విద్యార్థులు జీవితకాలంలో కనీసం ఒక సైకోయాక్టివ్ పదార్థాన్ని ప్రయత్నించినట్లు, గత సంవత్సరం 10.3% మంది మాదకద్రవ్యాలను ఉపయోగించినట్లు, మరియు గత నెలలో 7.2% మంది మాదకద్రవ్యాలు వాడినట్లు నివేదించారన్నారు. చిన్న పిల్లల్లో మాదకద్రవ్య ప్రయత్నాలు అరుదైనవి కాదని, విస్తృతమైన సమస్యగా ఉంది అని అధ్యయనం చూపిస్తుంది.పిల్లలలో 4% మంది పొగాకు వాడటం ప్రారంభించారని, 3.8% మంది మద్యం ఉపయోగిస్తున్నట్లు గుర్తించబడింది. అత్యంత ఆందోళన కలిగించే అంశం ఓపియాయిడ్ వాడకం %–% దాదాపు 40 లక్షల మంది చిన్నవయసు పిల్లలు దీనిని ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. సుమారు 3% మంది సూచనలేని ఔషధాలను, 2% మంది గంజాయిని, దాదాపు 2% మంది జిగురు మరియు ఇన్హేలెంట్లను ఉపయోగిస్తున్నారని నివేదిక తెలిపింది.అధ్యయనం ప్రకారం, అన్ని పదార్థాలు సగటున 12.9 సంవత్సరాల వయసులో ప్రారంభమవుతాయి, ఉచ్ఛ్వాస పదార్థాల వాడకం 11.3 సంవత్సరాల వయసులో, హెరాయిన్ ప్రయోగం సుమారు 12.3 సంవత్సరాల వయసులోనే మొదలవుతుందని తేలింది.డాక్టర్ ధావన్ మాట్లాడుతూ, “చిన్న పిల్లలు మాదకద్రవ్యాల వినియోగంలోకి ప్రవేశిస్తున్నప్పటి ప్రధాన కారణాలు వారి ప్రవర్తనా, భావోద్వేగ దుర్బలత, కుటుంబ వాతావరణం, తోటి పిల్లల ఒత్తిడి, సులభంగా లభ్యత, మరియు సామాజిక మార్పులు” అని తెలిపారు.వయస్సు, లింగం మరియు పర్యావరణం ఆధారంగా నమూనాలను విశ్లేషిస్తే, పదకొండు, పన్నెండో తరగతుల విద్యార్థులు ఎనిమిదో తరగతి విద్యార్థులతో పోలిస్తే రెండు



రెట్లు ఎక్కువగా మాదక పదార్థాలను ఉపయోగిస్తారు. విద్యార్థులలో సగం మంది పొగాకు, మద్యం, గంజాయి, హెరాయిన్ లభ్యత సులభంగా ఉన్నట్లు భావిస్తున్నారని సర్వే సూచిస్తుంది.అంతేకాక, అధ్యయనం భావోద్వేగ సమస్యల, హైపర్‌యాక్టివిటీ మరియు ప్రవర్తన సమస్యలు మాదకద్రవ్య వినియోగంతో నేరుగా సంబంధం కలిగి ఉండవచ్చని సూచించింది. “విద్యార్థుల మానసిక ఒత్తిడి, కుటుంబ సంఘర్షణలు, విద్యా ఒత్తిడి, తల్లిదండ్రుల మాదక వాడకం పిల్లల్లో మాదకద్రవ్యాల వినియోగ ప్రమాదాన్ని పెంచుతాయి” అని ధావన్ స్పష్టం చేశారు.ఈ విధంగా, చిన్నపిల్లలలో మాదకద్రవ్య వినియోగం కేవలం సరైన పరివార నియంత్రణ మరియు సామాజిక మద్దతుతో మాత్రమే తగ్గించవచ్చని అధ్యయనం హెచ్చరించింది.

# సినిమా



## తెలుగు వెండితెర తొలి అందగాడు..

తెలుగు సినీ చరిత్రలో ఒక విలక్షణ నటుడిగా, అమ్మాయిల కలల రాకుమారుడిగా కీర్తి ప్రతిష్టలు పొందిన వ్యక్తి హరనాథ్. పూర్తి పేరు బుద్ధరాజు అప్పల వెంకట రామ హరనాథరాజు. తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో జమీందారీ కుటుంబంలో 1936 సెప్టెంబర్ 2న జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే రాజసంతో, ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో పెరిగారు. కాకినాడలోని పీఆర్ కాలేజీలో చదువుకునే రోజుల్లోనే ఆయనకు భారీ అభిమానగణం ఏర్పడింది. మోటార్ సైకిల్‌పై స్టైల్‌గా రావడం, స్నేహితులతో కలిసి ఉండడం, గొడవల్లో ముందుండడం వంటి పనులు ఆయనలో హీరోకు ముందున్న హీరోయిజాన్ని చూపించాయి. నాటకాల పట్ల గల అభిరుచి హరనాథ్‌ను సినిమా రంగం వైపు నడిపించింది. డైరెక్టర్ రామిణీడు ఇచ్చిన అవకాశంతో 1959లో మాయింటి మహాలక్ష్మి చిత్రంతో వెండితెర అరంగేట్రం చేశారు. అనతికాలంలోనే స్టార్ హీరోగా గుర్తింపు పొందారు. మొదటి సినిమా హీరోయిన్ జమునతో ఆయనకు మంచి అనుబంధం ఏర్పడింది. వీరిద్దరూ కలిసి 30కి పైగా చిత్రాల్లో నటించారు. జమున కూడా హరనాథ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేవారని చెప్పుకునేవారు. ఒక దశలో ఎన్.టి.ఆర్, ఎ.ఎన్.ఆర్ వంటివారు జమునకు అవకాశం ఇవ్వనప్పుడు, హరనాథ్ ఆమెకు వరుస అవకాశాలు కల్పించారు.

హరనాథ్ కెరీర్‌లో ఎన్.టి.ఆర్‌తో ఆయనకు గల అనుబంధం ఎంతో ముఖ్యమైనది. 1961లో ఎన్.టి.ఆర్. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సీతారామ కళ్యాణంలో శ్రీరాముడి పాత్రకు హరనాథ్‌ను ఎంపిక చేశారు. ఈ చిత్రం కోసం ఎన్.టి.ఆర్. పెట్టిన కఠిన షరతులను (త్రాగకపోవడం, మాంసాహారం తినకపోవడం, కిరీటం నేల పెట్టకపోవడం వంటివి) హరనాథ్ పాటించారు. ఎన్.టి.ఆర్. రావణాసురుడిగా, హరనాథ్ శ్రీరాముడిగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఎన్.టి.ఆర్. హరనాథ్‌ను తన తమ్ముడిలా భావించేవారు. హరనాథ్ వ్యసనాలకు బానిసైనప్పుడు, ఆయన కుటుంబం కోరిక మేరకు ఎన్.టి.ఆర్. ఆయనకు నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. అయితే, హరనాథ్ తన వ్యక్తిగత వ్యసనాలకు లోబడిపోయారు. దీని వలన ఆయనకు రావలసిన అవకాశాలు శోభన్ బాబు, కృష్ణ వంటి నటులకు వెళ్లిపోయాయి.వ్యసనాల కారణంగా షూటింగ్‌లకు వెళ్లడం కష్టమై, సెట్‌లలో కూడా మందు తాగే పరిస్థితి ఏర్పడిందని వెటరన్ ఫిల్మ్ జర్నలిస్టులు చెబుతుంటారు. ఇది ఆయన కెరీర్‌కు తీవ్ర విఘాతం కలిగించింది. అయినప్పటికీ, ఆయన నటన పట్ల అంకితభావం, సహజత్వం అద్భుతంగా ఉండేవి. వ్యక్తిగత జీవితంలో భార్య భానుమతి దేవి ఆయనకు ఎంతో అండగా నిలిచారు. ఆయన వ్యసనాల పట్ల ఆమె ఎంతో ఓర్పుతో వ్యవహరించారు. వారికి పద్మజ అనే కూతురు, శ్రీనివాస్ బుద్ధరాజు అనే కుమారుడు ఉన్నారు. పద్మజ చిన్న వయసులోనే మరణించగా, అల్లుడు జీవీజీ రాజు సినీ నిర్మాణ రంగంలో ఉన్నారు, కుమారుడు శ్రీనివాస్ వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు.

చివరి రోజుల్లో సినిమారంగం నుంచి అవకాశాలు తగ్గి, ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. ఆరోగ్యం క్షీణించి, ప్రేగులు దెబ్బతినడంతో 1989 నవంబర్ 1న తన 53వ ఏట కన్నుమూశారు. ఆయన చివరి చిత్రం చిరంజీవితో కలిసి నటించిన నాగు. తన వ్యసనాల వలన తనను తాను బాధించుకున్నారే తప్ప, ఇతరులకు ఎప్పుడూ హాని చేయలేదని, స్నేహానికి ప్రాణమిచ్చేవారని ఆయనను అభిమానించేవారు చెబుతారు.





## గుడ్డి నమ్మకాలతో కాస్త జాగ్రత్త..

నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెరుగుతోంది. ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవడం ఉత్తమమని వంటింటి రుచులపై ఆసక్తి చూపుతున్నారు. కిచెన్‌లో లభించే ఆరోగ్యకరమైన పదార్థాల్లో వెల్లుల్లి ముందు వరుసలో ఉంటుంది. అయితే తెల్ల వెల్లుల్లి గురించి అందరికీ తెలుసు. కానీ మీరు నల్ల వెల్లుల్లి గురించి ఎప్పుడైనా విన్నారా? ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరంలోని జీవక్రియను మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిలో నలుపు, తెలుపు వెల్లుల్లి అని రెండు రకాలు ఉంటాయి. ఇంట్లో తయారుచేసిన తెల్ల వెల్లుల్లి బలమైన ఘాటు వాసనతోపాటు యాంటీమైక్రోబయల్ లక్షణాలు కలిగి ఉంటాయి. వీటిల్లో ఉండే అల్లిసిన్ కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు నయమవడంలో ఉపయోగపడుతుందని వైద్యులు అంటున్నారు. అయితే ఈ అల్లిసిన్ కడుపు సంబంధిత రుగ్మతలకు కారణమవుతుంది.నల్ల వెల్లుల్లిలోని అల్లిసిన్ కిణ్వ ప్రక్రియ ద్వారా మరింత విస్తృతమై సులభంగా శోషించదగిన యాంటీఆక్సిడెంట్‌గా మార్చబడుతుంది. ఇది %వా%-అల్లైల్ సిస్టీన్ (%వాాజ%) ప్రత్యేక లక్షణం. నల్ల వెల్లుల్లిలో లభించే %వాాజ% పచ్చి వెల్లుల్లిలోచాలా సులభంగా శోషించబడుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దాని యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా చాలా మంది దీనిని తమ ఆహారంలో చేర్చుకుంటారు. తెల్ల వెల్లుల్లి కంటే ఇది సులభంగా జీర్ణమవుతుంది. అందుకే చాలా మంది దీనిని తమ రోజువారీ ఆహారంలో తీసుకుంటూ ఉంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నల్ల వెల్లుల్లి శోథ నిరోధకమని అంటున్నారు. ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది గుండె, కాలేయ ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడటానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. నల్ల వెల్లుల్లి ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ కొందరు దీన్ని తీసుకోవడం వల్ల లేనిపోని సమస్యల్లో చిక్కుకుంటారు. రక్తం పలచగా ఉన్నవారు దీన్ని తీసుకోవడం అంత మంచిది కాదు. కడుపు నొప్పి వచ్చేవారు కూడా నల్ల వెల్లుల్లిని నివారించాలి. ఇది ట్రెండీగా ఉండటం వల్ల యాదృచ్ఛికంగా దీన్ని ఆహారంలో చేర్చుకుంటే సమస్యల్లో చిక్కుకుంటారు. అందుకే దీన్ని ఆహారంలో తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



## అంజీర్‌తో అద్భుతాలు..

చలికాలం వచ్చిందంటే చాలు.. బాడీలో ఇమ్యూనిటీ తగ్గి రకరకాల ఇన్ఫెక్షన్లు చుట్టుముడుతుంటాయి. ఈ సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం అంజీర్. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండూ సూపర్‌ఫుడ్‌గా గుర్తించిన అంజీర్ పండ్లు.. చలికాలంలో ఔషధంగా పనిచేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. రోజూ రెండు అంజూర పండ్లు తీసుకోవడం వల్ల కలిగే 8 అద్భుత ప్రయోజనాలు ఇవే..

ఇనుములాంటి ఎముకలు

అంజీర్ పండ్లు కాల్షియానికి కేరాఫ్ అడ్రస్. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధుల నుండి ఇది రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో వేధించే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే అంజీర్ తప్పనిసరి.

మలబద్ధకానికి చెక్

చలికాలంలో నీరు తక్కువగా తాగడం వల్ల చాలామంది మలబద్ధకంతో బాధపడుతుంటారు. అంజీర్‌లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ సహజ విరేచనకారిలా పనిచేసి, పేగులను శుభ్రపరుస్తుంది.

గుండె పదిలం

రక్తంలోని చెడు కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలను తగ్గించడంలో అంజీర్ కీలక పాత్ర పోషిస్తుంది. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తూ, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

మధుమేహ నియంత్రణ

అంజీర్ తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుంది.

రక్తహీనత దూరం

శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండి, త్వరగా అలసిపోయేవారికి అంజీర్ ఒక వరం. దీనిలోని ఐరన్ కంటెంట్ రక్తాన్ని వృద్ధి చేసి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది.

ఇమ్యూనిటీ బూస్టర్

విటమిన్ సి, ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లు.. జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడతాయి. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి.

బరువు తగ్గాలనుకునే వారికి..

శీతాకాలంలో బరువు పెరగకుండా ఉండాలంటే అంజీర్‌ను స్నాక్‌గా తీసుకోవచ్చు. ఇది తిన్న తర్వాత ఆకలి త్వరగా వేయదు, దీనివల్ల జీవక్రియ వేగవంతమవుతుంది. నిపుణుల సూచన ప్రకారం.. రెండు అంజీర్ పండ్లను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో ఆ పండ్లను తిని, ఆ నీటిని కూడా తాగాలి. ఇలా చేయడం వల్ల పోషకాలు శరీరానికి పూర్తిస్థాయిలో అందుతాయి.

## షెఫాలీ తుఫాన్ హాఫ్ సెంచరీ..

భారత్ వర్సెస్ శ్రీలంక మహిళల జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగాంగ రెండవ మ్యాచ్ విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి క్రికెట్ స్టేడియంలో జరిగింది. భారత జట్టు ఈ మ్యాచ్‌ను ఏకపక్షంగా గెలిచి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో, యువ విధ్వంసక బ్యాటర్ షఫాలి వర్మ జట్టుకు మ్యాచ్ విజేతగా నిరూపించుకుంది. ఆమె తుఫాను హాఫ్ సెంచరీతో భారత జట్టును విజయపథంలో నడిపించింది. అదే సమయంలో, బౌలింగ్‌లో వైష్ణవి శర్మ, శ్రీ చరణి , క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా తమదైన ముద్ర వేశారు.

తడబడ్డ లంక..

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. హర్షిత సమరవిక్రమ (33), కెప్టెన్ చమరి ఆటపట్టు (31) మినహా మిగిలిన వారు ఎవరూ పెద్దగా రాణించలేదు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ (2/31), శ్రీ చరణి (2/23) తలా రెండు వికెట్లు తీయగా, స్నేహ రాణా (1/11), క్రాంతి గౌడ్ (1/21) పొదుపుగా బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారు.షఫాలీ వర్మ విధ్వంసం..

129 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్ షఫాలీ వర్మ మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. కేవలం 27 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన షఫాలీ, శ్రీలంక బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టింది.

ఓపెనర్ స్మృతి మంధాన (14) త్వరగానే అవుట్ అయినప్పటికీ, షఫాలీ, జెమిమా అందించిన వేగం వల్ల భారత్ కేవలం 11 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 129 పరుగులు చేసి విజయం సాధించింది. వర్మ 34 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇందులో 11 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. జెమియా 26 పరుగులు, కౌర్ 10 పరుగులు, మంధాన 14 పరుగులు చేసి పెవిలియన్ చేరారు.

ఈ విజయంతో భారత్ 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. వరుసగా రెండు విజయాలతో టీమ్ ఇండియా మంచి ఊపులో ఉంది. మూడో టీ20 డిసెంబర్ 26న తిరువనంతపురంలో జరగనుంది.




## క్రికెట్ అభిమానులకు బ్యాడ్‌న్యూస్.. కోహ్లీ ఆటను చూడలేరు!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో చివరగా 2010లో కనిపించాడు. ఇన్నాళ్లకు మళ్లీ ప్రతిష్టాత్మక డొమెస్టిక్ టోర్నమెంట్‌లో కోహ్లీ ఆడుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కోహ్లీ ఆట చూసేందుకు అభిమానులు ఎదురుచూస్తున్నారు. డిసెంబరు 24 నుంచి ప్రారంభం కానున్న 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో.. షెడ్యూల్ ప్రకారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆంధ్ర, ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనున్నాయి. ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న కోహ్లీ ఇప్పటికే బెంగళూరుకు వచ్చాడు. ఈ నేపథ్యంలో కోహ్లీ ఆటను అభిమానులు నేరుగా చూడకపోవచ్చనే వార్తలు వస్తున్నాయి.

విజయ్ హజారే ట్రోఫీ ఫస్ట్ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించాలని కర్ణాటక క్రికెట్ అసోషియేషన్ భావించింది. అందులో భాగంగా రెండు స్టాండ్‌లు తెరిచి 2,000 నుంచి 3,000 మంది అభిమానులను లోపలికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అయితే ఈ ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, పలు భద్రతా కారణాలు పేర్కొంటూ అనుమతి నిరాకరించింది.

కాగా, ప్లేక్షకులను అనుమతించాలని కెసీఏ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసింది. దీంతో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి.. గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జీబీఏ) కమిషనర్ నేతృత్వంలో ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బెంగళూరు పోలీసు కమిషనర్, అగ్నిమాపక, అత్యవసర శాఖలు, ఆరోగ్య విభాగాల సభ్యులతో కూడిన ఈ కమిటీ.. చిన్నస్వామి స్టేడియాన్ని పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందించనుంది. దాని ఆధారంగా ప్రేక్షకులను అనుమతించాలా వద్దా అనే విషయంపై కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే ప్రభుత్వం స్టేడియంలోకి ప్రేక్షకులను అనుమతించే అవకాశం లేదనే వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అనుమతి రాకపోతే.. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను బ్యాకప్ వేదికగా పెట్టినట్లు.. అక్కడే ప్రేక్షుకులు లేకుండానే మ్యాచ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

దాదాపు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఈ ఏడాది ఐపీఎల్ టైటిల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆర్సీబీ విన్నింగ్ సెలెబ్రేషన్స్‌ను చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందారు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలన సృష్టించింది. అప్పటినుంచి ఈ స్టేడియంలో ఎలాంటి మ్యాచ్‌లు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి ఘటన మళ్లీ జరగకుండా కర్ణాటక ప్రభుత్వం జాగ్రత్త పడుతోంది. కాగా ఢిల్లీ జట్టుకు కోహ్లీ, పంత్, ఇషాంత్ శర్మ, నవ్‌దీప్ సైనీ వంటి స్టార్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com